
apmas

# 2 మన రైతు ఉత్పత్తి దారుల సంస్థకు ఋణము పొందే అర్హత ఉన్నదా? పార్ట్ - 1

మహేష్ అలగప్ప

మనం ముందు ప్రచురించిన భాగంలో మన రైతు ఉత్పత్తి దారు సంస్థలు (ఎఫ్.పి.ఓలు) ఋణాలు ఎందుకు తీసుకుంటాయి అనే విషయాలు చర్చించుకున్నాము[1]. అంతేగాక ఋణం అనేది ఉచితంగా వచ్చే గ్రాంట్ కాదని, సకాలములో తిరిగి చెల్లించాలని, రుణాలు పొందుటకు కొంత ఖర్చు అవుతుందని మనం అర్థం చేసుకున్నాము. ఇప్పుడు ఆ ఋణం పొందడానికి ఉన్న విధానాన్ని తెలుసుకుందాం!!

బ్యాంకులు లేదా ఇతర ఆర్థిక సంస్థల నుండి రైతు ఉత్పత్తి దారుల సంస్థలు ఋణాలు పొందుటకు కొన్ని అర్హతలు కలిగి వుండాలి.




## గుర్తించుకోవలసిన అంశాలు

**రైతు ఉత్పత్తి దారుల సంస్థలు బ్యాంకులు లేదా ఇతర ఆర్థిక సంస్థల నుండి ఋణాలు పొందాలంటే తప్పనిసరిగా కొన్ని అర్హతలు కలిగి ఉండాలి అంతే గాని కేవలం దరఖాస్తు చేయడం ద్వారా ఋణాలు పొందలేవు.**

## ఆ అర్హతలు ఏమిటి? అవి బాగా క్లిష్టంగా ఉంటాయా అనేది తెలుసుకుందాం...

### మొదటి మరియు ముఖ్యమైన అర్హత




**"రైతు ఉత్పత్తిదారుల కంపెనీలు/సంస్థలు చట్టబద్ధంగా అంటే సహకార లేదా కంపెనీల చట్టం కింద రిజిస్ట్రేషన్ చేయబడి ఉండాలి"** మీరు రైతు ఉత్పత్తిదారుల సంస్థను ఇప్పటికే రిజిస్టర్ చేయించి రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ కలిగి ఉన్నారు కదా!


చాల బాగుంది, మీ సంస్థ మొదటి మెట్టు దాటింది. రిజిస్టర్ అయిన తరువాత కావలసిన అర్హత – **"రైతు ఉత్పత్తిదారుల సంస్థలలో సభ్యులు మరియు వాటాదారులుగా రైతులు మాత్రమే ఉండి, సంస్థ వారి స్వంతం అయి ఉండాలి".** ఎఫ్.పి.ఓలో వ్యక్తిగత ఉత్పత్తి దారులతో పాటు ఉత్పత్తిదారుల సంఘాలు కూడా సభ్యులుగా ఉండవచ్చును. ఒకవేళ రైతు ఉత్పత్తిదారుల సంస్థల సమాఖ్య ఋణం కోసం దరఖాస్తు చేస్తున్నట్లయితే, సమాఖ్య లోని సంస్థలకు వాటి సభ్య రైతులే యజమానులుగా ఉండాలి.

దీనిని రుజువు చేయడానికి, సభ్యత్వ రిజిస్టర్ లో సభ్యుల జాబితా, వారి చిరునామా, వారికి ఉన్నభూమి, వారి ఆధార్ నంబర్లు మొదలగు వివరాలతో నమోదు చేయబడి ఉండాలి. దీనితో పాటు సంస్థ ఉపవిధులు/మెమోరాండం ఆఫ్ అసోసియేషన్ (MOA)/ ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ (AoA) లో సంస్థ వివిధ బ్యాంకులు లేదా వివిధ ఆర్థిక సంస్థల నుండి ఋణాలు తీసుకోవచ్చని స్పష్టంగా వ్రాయబడి వుండాలి.

రైతు ఉత్పత్తి దారు సంస్థలు ఈ పత్రాలను సిద్ధంగా ఉంచుకొని బ్యాంక్/ఇతర ఆర్థిక సంస్థల వారికి అవసరమైనప్పుడు, తనిఖీకి వచ్చినప్పుడు తప్పనిసరిగా చూపించాలి. అదే విధముగా, బ్యాంకులు మరియు ఇతర ఆర్థిక సంస్థల నుండి రైతు ఉత్పత్తి దారుల సంస్థలు ఋణాల కోసం దరఖాస్తు చేసుకోవడానికి మరియు ఋణాలు తీసుకోవడానికి పాలకవర్గమునకు అధికారం ఇస్తూ మహాసభ ఆమోదించిన తీర్మానం తప్పనిసరిగా ఉండాలి.

[1] మొదటి భాగం చదవాలంటే క్రింద ఇవ్వబడిన లింక్ ద్వారా చదవవచ్చును: https://apmas.org/pdf/fpofunds.pdf

# గుర్తించుకోవలసిన అంశాలు




**ఎఫ్.పి.ఓలు తప్పనిసరిగా అన్నిరకాల పత్రాలను మరియు రికార్డులను సిద్ధంగా ఉంచుకోవాలి. రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ మరియు సభ్యుల వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకొని, బ్యాంకులు మరియు ఇతర ఆర్థిక సంస్థలు అడిగినపుడు చూపించాలి.**

మరొక ముఖ్యమైన అర్హత ఏమిటంటే, “గడచిన ఆర్థిక సంవత్సరములలో ఎఫ్.పి.ఓకు పేరుకుపోయిన నష్టాలు ఉండకూడదు”, అంటే ఎఫ్.పి.ఓ లాభాలను ఆర్జించి ఉండాలి – నష్టాల్లో నడిచే వ్యాపారంగా ఉండకూడదు.

కొన్ని సందర్భాల్లో ఎఫ్.పి.ఓలలో కనీసం 500 మంది సభ్యులు లేదా 2 సంవత్సరాల అనుభవం ఉండాలని బ్యాంకు లు అడుగుతాయి. ఇతర సందర్భాల్లో ఒక సంవత్సరం ఆడిట్ రిపోర్ట్ సరిపోతుంది.

మరికొన్ని సంస్థలు ఎఫ్.పి.ఓలలోని మొత్తం సభ్యులలో 33% మంది చిన్న మరియు సన్నకారు రైతులు ఉండాలి అని అడుగుతున్నాయి.

వీటితో పాటు ఒక్కో బ్యాంక్ కు ఒక్కో విధమైన షరతులను అనుసరిస్తాయి.




**అన్ని బ్యాంక్ లు మరియు ఇతర ఆర్థిక సంస్థలు ఎఫ్. పి. ఓలకు ఋణం ఇవ్వాలి అంటే పై ఐదు షరతులు తప్పనిసరి**

బ్యాంకులు కోరుతున్న మరో షరతు ఏమిటంటే ప్రతి ఎఫ్.పి.ఓ కుడా ఆదాయపు పన్ను (IT) రిటర్న్‌లు దాఖలు చేసి ఉండాలి. ఎఫ్.పి.ఓకు ఆదాయపు పన్ను చెల్లింపు మినహాయింపుతో సంబంధం లేకుండా, వారి ఆదాయపు పన్ను రిటర్న్‌లను తప్పనిసరిగా దాఖలు చేసి వుండాలి.

ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేసినట్లు రుజువు తప్పనిసరిగా బ్యాంకులు /ఇతర ఆర్థిక సంస్థలకు చూపించాలి. ప్రతి ఎఫ్.పి.ఓ కూడా ఆడిటర్‌ని నియమించుకొని వారితో మంచి అవగాహన కలిగి, వారిచే ఆడిటింగ్, రిటర్నులను దాఖలు చేయుట, అవసరమైనప్పుడు సర్టిఫికేషన్ చేయించడం మరియు న్యాయపరమైన సలహాలు పొందడం మంచి పద్ధతి.

## మర్యాదరామన్న పట్నం రైతు ఉత్పత్తిదారుల కంపెనీ (ఎఫ్.పి.సి) యొక్క అనుభవం

**మనం ఆదాయపు పన్ను రిటర్న్‌లను తప్పనిసరిగా ఫైల్ చేసి ఉండాలి!!!**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము, అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలానికి చెందిన మర్యాదరామన్న పట్నం రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లి. కంపెనీల చట్టం కింద రిజిస్టర్ అయ్యింది. గత నాలుగు ఆర్థిక సంవత్సరాలలో ఈ ఎఫ్.పి.ఓ చేసిన వ్యాపారం:

| ఆర్థిక సంవత్సరం | ఆదాయం (రూ.) |
|---|---|
| 2019-20 | 35.28 లక్షలు |
| 2020-21 | 104.53 లక్షలు |
| 2021-22 | 86.50 లక్షలు |
| 2022- 23 | 191.71 లక్షలు |

ప్రారంభం నుండి లాభాల్లో ఉండి గత నాలుగు సంవత్సరాలుగా లెక్కలను ఆడిట్ చేయించి, ప్రతి సంవత్సరం కుడా వార్షిక రిటర్న్‌లను సమర్పిస్తూ ఆడిట్ నివేదికలను కూడా కలిగి ఉంది. కానీ రైతు ఉత్పత్తి దారుల కంపెనీలు ఆదాయపు పన్ను మినహాయింపును కలిగి ఉన్నాయని భావించి ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయవలసిన అవసరం లేదని భావించి ఆ పని చేయలేదు.

మర్యాదరామన్న పట్నం ఎఫ్.పి.సి స్థానిక కెనరా బ్యాంక్ లో కరెంట్ ఖాతాను కలిగి ఉండి తమ ఆర్థిక లావాదేవీలు అన్నీ కుడా ఈ బ్యాంక్ నుండే కొనసాగించుచున్నది.

తమ వ్యాపారాన్ని పెంపొందించుట కొరకు కావలసిన ఋణం పొందడానికి డిసెంబర్, 2022 లో ఎఫ్.పి.సి మదనపల్లెలోని కెనరా బ్యాంకును సంప్రదించింది. తమ బ్యాంకులో ఎఫ్.పి.సి ఎక్కువ లావాదేవీలు చేస్తున్నందువలన బ్రాంచ్ మేనేజర్ వెంటనే ఎఫ్.పి.సిని సందర్శించి, వ్యాపార కార్యక్రమాలను, ఆడిట్ స్టేట్‌మెంట్‌లు, డైరెక్టర్ల సిబిల్ రేటింగ్‌లు మొదలైనవాటిని పరిశీలించి రూ.20 లక్షల ఋణమును మంజూరు చేయడానికి ఒప్పుకోవడం జరిగింది. కానీ, ఎఫ్.పి.సి ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయలేదని గ్రహించిన మేనేజరు ఋణము మంజూరు చేయలేదు. కాబట్టి, ఎఫ్.పి.సి ఋణము పొందే అవకాశం కోల్పోయింది.

ప్రస్తుతము ఎఫ్.పి.సి ఒక సమర్థవంతమైన వ్యాపార ప్రణాళిక కలిగి ఉండి, వ్యాపారం పెంపొందించడానికి మంచి అవకాశాలు ఉన్నప్పటికీ తగిన పెట్టుబడి లేక ఇబ్బంది పడుతున్నది.

మర్యాద రామన్నపట్నం ఎఫ్.పి.సికి చట్టబద్ధమైన కార్యక్రమాలు సకాలములో పూర్తిచేయడానికి ఇది ఒక గుణపాఠం.

– **ప్రాజెక్ట్ మేనేజరు, మర్యాదరామన్న పట్నం ఎఫ్. పి. సి**




## గుర్తించుకోవలసిన అంశాలు

**ఎఫ్.పి.ఓలు తప్పనిసరిగా ఆదాయపు పన్ను వార్షిక రిటర్నులు దాఖలు చేయాలి. ఋణం కోసం దరఖాస్తు చేసేటప్పుడు తప్పనిసరిగా ఈ పత్రాలు అవసరం. ఋణాలు పొందాలంటే ఎఫ్.పి.ఓ లాభాలు గడిస్తూ ఉండాలి, నష్టాలు వచ్చే వ్యాపారం చేయరాదు.**

ఇప్పుడు ఎఫ్.పి.ఓ ఋణం పొందాలంటే ఎఫ్.పి.ఓకు ఏమేమి అర్హతలు ఉండాలో మీకు స్పష్టంగా అర్థం అయింది కాబట్టి, తరువాత ఏమిచేయలన్నది తెలుసుకుందాం.

సాధారణంగా బ్యాంకు లేదా ఇతర ఆర్థిక సంస్థల నుండి ఋణము పొందే ప్రక్రియ దరఖాస్తు ఫారమ్ నింపడంతో ప్రారంభమవుతుంది. ఈ దరఖాస్తు ఫారంలు ప్రతి బ్యాంక్ లేదా ఇతర ఆర్థిక సంస్థలకు వేరు వేరుగా ఉండవచ్చును. అయితే ప్రతి దరఖాస్తు ఫారంలో కూడా ఎఫ్.పి.ఓ యొక్క ప్రాథమిక సమాచారాన్ని నింపాలి. అందువలన ప్రతి ఎఫ్.పి.ఓ కూడా ప్రాథమిక సమాచారం ఎప్పటికపుడు నవీకరిస్తూ తమ వద్ద సిద్ధంగా ఉంచుకోవాలి.




ఋణ దరఖాస్తు పత్రము నమునా అనుబంధం-1 లో ఇవ్వడం జరిదింది.

**ఈ దరఖాస్తు పత్రము లో సాధారణంగా క్రింది అంశాలు ఉంటాయి**

1. ఎఫ్.పి.ఓ పూర్తి పేరు:
2. చిరునామా: గ్రామము పేరు, మండలము, జిల్లా
3. ఏ చట్టము క్రింద రిజిస్ట్రేషన్ చేయబడినది:
4. ఎఫ్.పి.ఓ పరిధి, గత మూడు సంవత్సరాలుగా పండించే వివిధ పంటలు
5. వాటాదారుల సంఖ్య (చిన్న మరియు సన్నకారు రైతుల సంఖ్య, మహిళలు, వెనుకబడిన కులాలు, మొదలగునవి)


ఏ అవసరం కొరకు మరియు ఎంత ఋణం కావాలో ఋణ దరఖాస్తులో వ్రాయాలి.

ఋణ దరఖాస్తు పత్రాలు ఇంగ్లీష్ మరియు ప్రాంతీయ భాషలలో ఉంటాయి.

పూర్తి చేసిన దరఖాస్తు పత్రాలను ఎఫ్.పి.ఓ ఉపవిదులు, MoA, AoA, పాలకవర్గ సభ్యుల ఆధార్ కార్డులు మొదలగు పూర్తి వివరాలాతో బ్యాంకుకు ఇవ్వాలి.

ఎఫ్.పి.ఓలు తమ ఖాతాను ప్రారంభించిన సమయంలో కొన్ని పత్రాలను బ్యాంక్‌కి సమర్పించి ఉంటారు.

దరఖాస్తు పత్రముతో పాటు సమర్పించాల్సిన అన్ని రకాల పత్రాలను జత పరిస్తే, త్వరితగతిన తనిఖీ చేసి, సమయం వృధా కాకుండా బ్యాంకు ఋణం మంజూరు చేయుటకు అవకాశం ఉంటుంది.




1. ఎఫ్.పి.ఓ పాన్ కార్డు
2. గత ఆరు మాసాల బ్యాంక్ స్టేట్ మెంట్
3. ఎఫ్.పి.ఓ ఉపవిధులు/MoA/AoA
4. గత రెండు సంవత్సరాల ఆస్థి బాధ్యతల పట్టికలు/లాభ నష్టాల పట్టికలు
5. కనీసం ఒక సంవత్సరం ఆదాయపు పన్ను వార్షిక రిటర్నులు దాఖలు చేసిన పత్రాలు
6. ఎఫ్.పి.ఓ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్
7. ఎఫ్.పి.ఓ లెటర్ హెడ్ లో వాటాదారుల వివరాలు
8. ఋణము పొందుటకు పాలకవర్గ తీర్మానం
9. పాలకవర్గ సభ్యుల జాబితా (DINలతో)
10. అటెస్ట్ చేయబడిన పాలకవర్గ సభ్యుల పాన్ కార్డులు
11. అటెస్ట్ చేయబడిన పాలకవర్గ సభ్యుల ఆధార్ కార్డులు
12. పాలకవర్గ సభ్యుల వ్యక్తిగత బ్యాంకు పాస్ పుస్తకాల మొదటి పేజి ప్రతులు
13. పాలకవర్గ సభ్యుల పాస్ పోర్ట్ సైజు ఫోటోలు (ఎన్ని ఫోటోలు అనేది ఋణము పొందే బ్యాంకును బట్టి ఉంటుంది)



## గుర్తించుకోవలసిన అంశాలు

**ఋణము జాప్యము లేకుండా త్వరగా పొందుటకు దరఖాస్తుతో పాటు బ్యాంక్ వారు కోరిన అన్ని రకాల పత్రాలు జత చేయవలెను**

ఋణము కొరకు దరఖాస్తులను బ్యాంక్/ఇతర ఆర్థిక సంస్థలకు సమర్పించిన తర్వాత వారు ఋణాన్ని ఇవ్వాలా వద్దా అని తెలుసుకోవడానికి మదింపు చేస్తారు. ఈ మదింపులో ముఖ్యంగా మూడు అంశాలను తప్పనిసరిగా చూస్తారు.

- ఎఫ్.పి. ఓ చేస్తున్న వ్యాపారంలో సాంకేతిక అంశాలు
- వ్యాపారం యొక్క ఆర్థిక అంశాలు
- ఋణ ప్రతిపాదన యొక్క సామర్థ్యం

ఎఫ్.పి.ఓ ఋణము పొందడానికి తెలుసుకోవలసిన అంశాలను మేము తరువాత మాడ్యూల్స్‌లో ప్రతి ఒక్కటి లోతుగా తెలియజేస్తాము.

ఇక్కడ చర్చించిన అంశాలలో వేటికైనా మరిన్ని వివరాలు కావాలంటే దయచేసి మమ్మల్ని నిస్సంకోచంగా అడగండి. మేము మీకు తెలియజేస్తాము.

తదుపరి మాడ్యూల్‌లో ఎఫ్.పి.ఓ సమర్పించే ఋణ దరఖాస్తును మదింపు చేయుట కొరకు బ్యాంకులు లేదా ఇతర ఆర్థిక సంస్థలు అనుసరించే మదింపు ప్రక్రియ గురించి తెలుసుకుందాము.

apmas

# ఋణ దరఖాస్తు నమూనా పత్రము

| | | |
|---|---|---|
| 1 | ఎఫ్.పి.ఓ పేరు | |
| 2 | చిరునామా | గ్రామము<br>మండలము<br>జిల్లా & రాష్ట్రము<br>పిన్<br>ఫోన్ నెంబరు |
| 3 | ఏ చట్టము క్రింద రిజిస్ట్రేషన్ చేయబడినది సహకార సంఘాల చట్టం 1995/ కంపెనీల చట్టం 2013 | |
| 4 | ఎఫ్.పి.ఓ పరిధి (గ్రామాలు, మండలాలు) | |
| 5 | గడచిన మూడు సీజన్ లలో పంటల వారిగా వివరాలు | ఖరీఫ్ -- 1. 2. 3. 4.<br>రభి -- 1. 2. 3. 4.<br>సమ్మర్ -- 1. 2. 3. 4. |
| 6 | వాటాదారుల మొత్తం (చిన్న, సన్నకారు రైతుల సంఖ్య, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతులుసంఖ్య మొదలగునవి) | Total of which<br>SF/MF<br>SC<br>ST<br>Women |
| 7 | సభ్యులు కాని వారు ఎంత మంది సేవలు పొందుతున్నారు | |
| 8 | పాలకవర్గ సభ్యుల వివరాలు (పేర్లు. లింగము) | |
| 9 | గడచిన సంవత్సర కాలంలో పాలక వర్గం సమావేశాల వివరాలు | |
| 10 | సి.ఈ.ఓ వివరాలు | |
| 11 | ప్రోత్సాహక సంస్థ పేరు | |
| 12 | ప్రోత్సాహక సంస్థ అందించిన తోడ్పాటు | |
| 13 | చట్టబద్ధమైన కార్య క్రమాలు | |
| 14 | ఎఫ్.పి.ఓ కు ఉన్న మౌలికి సదుపాయాలు | |
| 15 | ఎఫ్.పి.ఓ కలిగి ఉన్న వివిధ రకాల అనుమతులు. సర్టిఫికెట్స్ | |
| 16 | ఎఫ్.పి.ఓ వాటాధనము | |
| 17 | ఋణము రకము | టర్మ్ లోన్ / క్యాష్ క్రెడిట్ |
| 18 | ఋణ అవసరము | |
| 19 | కావలసిన మొత్తం ఋణము రూ.లు. | |
| 20 | ప్రస్తుత వ్యాపార వివరాలు = కార్యక్రమాలు మరియు ఆదాయం | |
| 21 | వ్యాపార ప్రణాళిక (సంక్షిప్తంగా) | |
| 22 | నాబార్డు / ఎస్.ఎఫ్.ఎ.సి వారినుండి ఋణము పొందుటకు అర్హత కలిగి ఉన్నారా ? | |
| 23 | బ్యాక్వార్డ్ లింకేజెస్ | |
| 24 | మార్కెట్ లతో ఒప్పందాలు | |
| 25 | గడచిన మూడు సంవత్సరాల ఆడిట్ పట్టికలు - ఒకవేళ ఎఫ్.పి.ఓ కొత్తదైతే అప్పటి నుండి ఆడిట్ పట్టికలు | |
| 26 | రాబోయే మూడు సంవత్సరాల అంచనా ఆర్థిక పట్టికలు | |
| 27 | గతములో ఏదైనా ఋణము తీసుకొని ఉంటే ఆ వివరాలు (ఏ కార్యక్రమానికి వినియోగించినారు మరియు వాటి పరిస్థితి) | |
| 28 | తనఖా పెట్టడానికి ఉన్న ఆస్తులు | |
| 29 | సమర్పించవలసిన పత్రాలు (MoA. AoA, Byelaws) | |

**మీ ప్రశ్నలు, సలహాలు, సూచనలకు**

**fpofinance@apmas.org కి మెయిల్ రాయండి**

apmas

11 & 12, HIG, HUDA Colony, Tanesha Nagar, Near Dream Valley,
Manikonda, Hyderabad - 500089, Telangana.
Phone: +91 - 8413 - 403118
Website: http://apmas.org